లారీ ఓనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి - ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ 8లో..

కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించండి 8లో..



క్వార్టర్ల కేటాయింపు, అప్పగింతలో
కాసుల దందా

- రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం
- సింగరేణిలో కొందరు అధికారులు, పైరవీకారుల చేతివాటం

గోదావరిఖని, జనవరి 5: సింగరేణి కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు, అప్పగింతల్లో అడుగడుగునా కాసుల దందా కొనసాగుతున్నది. పదవీవిరమణ పొంది ప్రశాంతంగా వ్యక్తిగత జీవితంలోకి అడుగు పెట్టే సందర్భంలో కూడా అధికారులు, కార్మిక సంఘాల పైరవీకారులు గని కార్మికులను అరిగోస పెడుతున్నారు. డబ్బుల కోసం పర్సనల్ డిపార్ట్‌మెంట్, జీఎం ఆఫీస్‌ల చుట్టూ తిప్పించుకుంటున్నారు. కార్మికుడికి ఇచ్చిన క్వార్టర్‌ను తిరిగి సింగరేణి సంస్థకు అప్పగించాలన్నా, మెడికల్ అన్‌ఫిట్ ద్వారా సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందిన వాళ్లు, లేదా సీనియార్టీ ఉన్న కార్మికులు క్వార్టర్‌ను పొందాలన్నా కార్మికుడి జేబులు ఖాళీ కావాల్సిందే.. అధికారులు, పైరవీకారుల జేబులు నిండాల్సిందే.. క్వార్టర్ వెకేషన్‌కు, కేటాయింపునకు వెయ్యి కొర్రీలు పెడుతూ కార్మికుల్ని ఇబ్బందిపెడుతున్నారు.

కౌన్సెలింగ్‌కు రాక ముందే క్వార్టర్ల కేటాయింపులో అందినంత దండుకుంటున్నారు. కార్మికుడు పదవీ విరమణ పొంది క్వార్టర్‌ను కంపెనీకి అప్పగిస్తేనే అతనికి గ్రాట్యూటీ డబ్బులు వస్తాయి. ఇవి లక్షల రూపాయల్లో ఉంటాయి. క్వార్టర్‌ను అప్పగించినా, అప్పగించక పోయినా రిటైర్డ్ అయిన నెలరోజుల్లో గ్రాట్యూటీ సింగరేణి కార్మికుడికి చెల్లింపు జరగాలి. ఇతర బొగ్గు సంస్థ ల్లోనూ ఇదే జరుగుతుంది.. కానీ సింగరేణిలో మాత్రం క్వార్టర్‌ను కంపెనీకి అప్పజెప్పే తతంగం ముగిసే వరకు ఎన్ని మాసాలు గడిచినా కార్మికుడికి గ్రాట్యూటీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఏళ్ల తరబడి ఉద్యోగం చేసిన కార్మికుడు తనకు కేటాయించిన డీ టైప్, టీ2 టైప్ క్వార్టర్‌లో కుటుంబ అవసరాల నిమిత్తం క్వార్టర్ ముందు, వెనుక రేకుల షెడ్డు వేసుకుంటారు. ఇవి కూలదోస్తే కానీ క్వార్టర్ వెకేషన్‌కు ఒప్పుకోమని అధికారులు చెబుతుంటారు. కానీ రిటైర్డ్ అయి వెళ్లిపోయే కార్మికుడు తాను వేసుకున్న రేకుల షెడ్లకు అదే క్వార్టర్‌ను పొందిన మరో కార్మికుని వద్ద రూ.10 వేలకో లేదా రూ.20వేలకో మాట్లాడుకునేందుకు ఆశపడతాడు. ఇలాంటి బలహీనతలను అడ్డుపెట్టుకుని అధికారులు రిటైర్ అయిన కార్మికులను ఇబ్బంది పెడుతున్నారనే ఆరోపణలున్నాయి..

క్వార్టర్ పొందాలనుకునే కార్మికుడి కష్టాలకు అంతే లేదు. సింగరేణిలో 52వేల క్వార్టర్లు ఉన్నప్పటికీ 40వేల మంది కార్మికులకు క్వార్టర్లు కేటాయించేందుకు ఇంకా సాకులు చెబుతూనే ఉన్నది. కోల్‌బెల్ట్ పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాల్లో ఒక క్వార్టర్ కావాలంటే కనీసం లక్ష రూపాయల ఖర్చు లేకుండా కార్మికులకు మంచి క్వార్టర్ దొరికే పరిస్థితి లేదు. క్వార్టర్ కేటాయింపు కోసం పారదర్శకత పేరుతో కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తున్నప్పటికీ ఇందులో కిటుకులు తెలిసిన పర్సనల్ విభాగం అధికారులు, ట్రేడ్ యూనియన్ నాయకులు క్వార్టర్ల కేటాయింపుల్లో అందినంత దండుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో క్వార్టర్లను కౌన్సెలింగ్‌కు రాకముందే పక్కకు పెడుతున్నారు. దొడ్డిదారిన వచ్చిన వారికి, లంచాలు సమర్పించుకునే వారికి వాటిని కేటాయిస్తున్నారు. ఉన్నవి బాగా లేవని, అనుకూలం కాదని అర్హులైన కార్మికులు కౌన్సెలింగ్‌లకు హాజరవుతూ వెనుతిరిగి పోతున్నారు. ఇలాంటి వారు మరో కౌన్సెలింగ్ కోసం ఎదురుచూస్తున్నారు.

పట్టించుకోని యాజమాన్యం..

పదవీ విరమణ పొందిన కార్మికులది మరో కథ. డీ, టీ2 టైపు క్వార్టర్లు కట్టి చాలా ఏళ్లు అయ్యింది. పిల్లలు పెరిగి, పెళ్లిళ్లు జరిగిన కుటుంబ సభ్యుల సంఖ్య పెరగడంతో క్వార్టర్‌కు అనుబంధంగా షెడ్లు కట్టుకోవడం సర్వసాధారణం అయ్యింది. సొంత ఖర్చులతో నిర్మాణాలు చేసుకుంటారు. ఇలాంటి క్వార్టర్ల వెకేషన్ ఇవ్వకుండా గ్రాట్యూటీలను ఆపి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారు. కొంత మంది అధికారులు, కార్మిక నాయకులు ఈ ప్రక్రియను ఆర్థిక వనరుగా మార్చుకున్నారు. ఇటు క్వార్టర్ల కేటాయింపులు, అటు కారుణ్య నియామకాల్లో కాసుల పంట పండించుకుంటున్నారు. రిటైర్డ్ కార్మికులు ఉన్నది ఉన్నట్టుగా అప్పజెప్పి తమ సమ్మతితో బాండ్ పేపర్ కూడా రాసి ఇస్తున్నప్పటికీ వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వడానికి నెలల తరబడి కార్మికులను తిప్పుకుంటున్న సంఘటనలు ఉన్నాయి. పదవీ విరమణ అనంతరం రావాల్సిన సొమ్ము రాక అవస్థలు పడుతున్న సింగరేణి కార్మికులెందరో ఉన్నారు.

అధికారుల క్వార్టర్లకు సర్వెంట్ క్వార్టర్లు, కారు షెడ్డులాంటి అనుబంధ వసతులు ఎన్ని ఉన్నా పట్టించుకోని యాజమాన్యం అతిచిన్న సింగరేణి క్వార్టర్‌లో నివాస ముండే కార్మికులు కుటుంబ అవసరాల కోసం షెడ్డు వేసుకుంటే మాత్రం వేధింపులకు గురవుతున్నారు. పద్ధతి ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించడం, ఖాళీ అయిన ప్రతి క్వార్టర్‌ను కౌన్సెలింగ్‌లో పెట్టడం, సీనియార్టీ ప్రాతిపదికన కార్మికులకు క్వార్టర్లు కేటాయించడం జరగాల్సి ఉంది.

పదవీవిరమణ పొందిన కార్మికుడు క్వార్టర్ అప్పజెప్పిన వెంటనే వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. కొన్ని క్వార్టర్లను ఇతర కార్మికులకు కేటాయించి క్వార్టర్ ఖాళీ చేసిన కార్మికుడికి వెకేషన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం పై సింగరేణిలో ఉన్నతాధికారులు విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా క్వార్టర్ల కేటాయింపు, వెకేషన్ సందర్భాల్లో పారదర్శకత ప్రామాణికం కావాలి. మెడికల్ అన్‌ఫిట్ కార్మికుడి క్వార్టర్ అప్పగింత, కేటాయింపుల్లో పెద్దగా సమస్యలు లేవు కానీ సాధారణంగా జరిగే క్వార్టర్ల కేటాయింపుల్లోనే అవినీతి కొనసాగుతున్నది. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు ఈ దందాపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.



రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



ట్రాక్టర్‌తో కంచెను తొలగిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

అంతర్గాం, జనవరి 5: సింగరేణి యాజమాన్యం రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం పట్టణంలోని 1వ డివిజన్ ఏరియాలోగల పాములపేట, విలేజి రామగుండానికి చెందిన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సింగరేణి యాజమాన్యం కంచె ఏర్పాటు చేయగా శుక్రవారం రైతులతో కలిసి కంచెను తొలగించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఓసీపీ4 కోసం లింగాపూర్, మేడిపల్లి, పాములపేట, ఆబాది రామగుండం రైతులు తమ విలువైన పంటపొలాలను త్యాగం చేశారన్నారు. నిరుపయోగంగా ఉన్న సింగరేణి భూములను కొన్నేళ్లుగా రైతులు సాగు చేసుకుంటుండగా సింగరేణి యాజమాన్యం కంచె ఏర్పాటుచేసి రైతుల నోట్లో మట్టి కొడుతోందని ఆరోపించారు. లింగాపూర్ ఎస్సీ కాలనీ వాసులకు పునరావాసం కల్పించకుండా సింగరేణి సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల నుంచి సేకరించిన భూములను తిరిగి రైతులకే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు, పాతిపెల్లి ఎల్లయ్య, సింగం కిరణ్‌గౌడ్, ఈదునూరి హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజా పాలన దరఖాస్తులను కట్టుదిట్టంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డేటా ఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ రూపొందించిందని, మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు ఆన్‌లైన్ ప్రజా పాలన వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చి తమ దరఖాస్తులు సమర్పించారని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు సదరు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం చాలా కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుదారుల వివరాలను ఎలాంటి చిన్న పొరపాటు కూడా లేకుండా ఆన్‌లైన్‌లో భద్రపరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన వెబ్‌సైట్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు లాగిన్ అందిస్తామని, మండలాలలో అవసరమైన మేర కంప్యూటర్లు, వేగవంతమైన అంతర్జాలం మొదలగు ఏర్పాట్లు చేశామని, వెంటనే దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ప్రారంభించి ప్రభుత్వం నిర్దేశించిన జనవరి 17 లోగా జిల్లాలో వచ్చిన ప్రజా పాలన దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్, వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారు దరఖాస్తు చేసుకున్న పథకాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేసే సమయంలోదరఖాస్తుదారుల వివరాలు అసంపూర్ణంగా ఉంటే వెంటనే సంబంధిత ఎంపీడీవో లేదా తహసిల్దార్ కు సమాచారం అందించాలని, దరఖాస్తుదారుల నుంచి అసంపూర్ణంగా ఉన్న సమాచారం సేకరించి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, డీపీవో చంద్రమౌళి, ఈడీఎం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దపల్లిలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్
ముత్యాల ముగ్గుల పోటీలు
- ఉదయం 10 గంటలకు ప్రారంభం

పెద్దపల్లి కల్చరల్, జనవరి 5: 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంకు ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగుళూరు.. రియల్ పార్ట్‌నర్ స్వర్గసీమ సుకేతన' స్థానిక పార్ట్‌నర్ మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి కరస్పాండెంట్ అడవల్లి నవీన్ సహకారంతో నిర్వహిస్తున్న పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో ఈనెల 6న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ముత్యాల ముగ్గుల పోటీ జరగనున్నాయి. సనాతనంగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతి ఏటా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యం లో ముత్యాల ముగ్గుల పోటీను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా ముగ్గుల పోటీలకు ఏర్పాట్లు చేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి కింద రూ.6 వేలు, రెండో బహుమతి కింద రూ.4 వేలు, మూడో బహుమతి కింద 3 వేల రూపాయల నగదు, 20మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ఉదయం 9 గంటల వరకు వేదిక వద్దకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ఎన్ని వరుస లో చెప్పగలిగి ఉండాలి. ఆ ముగ్గులో సంక్రాంతి నేపథ్యం గానీ, ఇతర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబించే అంశాలు గానీ, సామాజిక అంశాలపై కూడా ముగ్గులు వేయవచ్చు. ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలి. ముగ్గు ఒకరు మాత్రమే వేయాలి. రంగులు అందించేందుకు ఒకరు సహాయకులుగా ఉండవచ్చు. పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయర మణారావు, అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ హాజరుకానున్నారు.

ఆధార్ అప్‌డేట్ సమయంలో నిర్ణీత రుసుం మాత్రమే చెల్లించాలి
- అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ లాల్

పెద్దపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డులో పేరు, తదితర వివరాలను అప్‌డేట్ చేసుకునే సమయంలో రశీదులో వచ్చే రుసుము మాత్రమే చెల్లించాలని, అదనంగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు కేంద్రాలు, మీ సేవా కేంద్రాలలో అధిక డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రారంభం
- 17లోగా పూర్తి చేసేందుకు సన్నాహాలు



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ అశోక్‌కుమార్

కోల్‌సిటీ, జనవరి 5: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 50డివిజన్లలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజాపాలన వార్డు సభలు శుక్రవారం ముగిశాయి. నగర పాలక సంస్థ కార్యాలయ కౌంటర్లలో శుక్రవారం నాటికి 47,322 దరఖాస్తులు వచ్చాయి. 57,418 కుటుంబాల నుంచి ఈ దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు పేర్కొంటున్నారు. కేవలం అభయ హస్తం పథకాలకే 44,987దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం ఒక్క రోజే 5,135దరఖాస్తులు వచ్చాయి. రేషన్‌కార్డులు, ఇతర పథకాలకు సంబంధించి కూడా పెద్దఎత్తున ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 2,335 ఇతర దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రేషన్‌కార్డుల దరఖాస్తులే ఎక్కువగా ఉన్నాయి. అభయహస్తం దరఖాస్తులకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభమైంది. కార్పొరేషన్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రజాపాలన వార్డు సభలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గత 28న వార్డు సభలు ప్రారంభం కాగా, శుక్రవారం 4, 38, 49, 50 డివిజన్లలో ఈ సభలు నిర్వహించారు. వార్డు సభల్లో దరఖాస్తు చేసుకో లేనివారు శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా అవకాశం ఇచ్చారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని డాటాఎంట్రీ స్పెషల్‌ఆఫీసర్ అశోక్‌కుమార్, కమిషనర్ నాగేశ్వర్ పరిశీలించారు.

9,10 తేదీల్లో బాల వైజ్ఞానిక ప్రదర్శన

పెద్దపల్లి కల్చరల్, జనవరి 5 : జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 9,10 తేదీల్లో నిర్వహించనున్నట్లు డీఈవో డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎగ్జిబిషన్‌లో పాల్గొనాలని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకమైన ఆలోచనలకు పదును పెట్టి గైడ్ టీచర్ల సహకారంతో నమూనా, ప్రాజెక్టులను రూపొందించాలన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టు 3 నిమిషాలలోపు నిడివితో క్లుప్తంగా వివరిస్తూ రూపొందించిన వీడియోను యూ ట్యూబ్(పబ్లిక్) లింక్, ఫొటో, సంక్షిప్త వివరణను ఈనెల 9వ తేదీ సాయంకాలం 5 గంటలలోగా పంపాలని వివరించారు. ఇప్పటికే నమోదు చేసుకున్న విద్యార్థులతో పాటు నూతన విద్యార్థులు సైతం గడువులోగా తమ వీడియోలను పంపాలని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల విధిగా కనీసం 2 ఎగ్జిబిట్స్ రూపొందించి పాల్గొనాలని, 6-8 తరగతుల విద్యార్థులు జూనియర్, 9 నుంచి 10వ తరగతి విద్యార్థులు సీనియర్‌లుగా పరిగణింపబడుతారని, మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావును సెల్‌ఫోన్ నంబరు 9951504622లో సంప్రదించాలని తెలిపారు.


క్యాలెండర్ ఆవిష్కరణ

అంతర్గాం, జనవరి 5: రామగుండం పట్టణంలోని బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్ఈ కార్యాలయంలో 1535యూనియన్ క్యాలెండర్‌ను శుక్రవారం ఎస్ఈ విజయేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు కలిసికట్టుగా పని చేసి విద్యుత్ ఉత్పాదన లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ముందుగా యూనియన్ నాయకులు ఎస్ఈకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ తఖీ, నజ్మీ, గుర్రం కుమారస్వామి, కూసం శ్రీనివాస్, దుర్గయ్య, చంద్రమోహన్, రాజేందర్ పాల్గొన్నారు.

'ఉద్యమకారులను మోసం చేసిన బీఆర్ఎస్'

కళ్యాణ్‌నగర్, జనవరి 5: తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను బీఆర్ఎస్ మోసం చేసిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామగుండం ఇన్‌చార్జి పిడుగు కృష్ణ ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సబ్బండ వర్గాల ప్రజలు రోడ్డెక్కారని, విద్యార్థులతోపాటు తాము ఎన్నో లాఠీదెబ్బలు తిని జైల్లో మగ్గామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎలాంటి న్యాయంచేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తించి 250చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి ముందుకురావడం హర్షనీయమని, తెలంగాణ ఇచ్చిన సోనియగాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 7న జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో సభను ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఈ సమావేశానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కూడా ఆహ్వానించినట్టు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో గుండేటి ఐలయ్య, నారాయణరెడ్డి, అనుముల కళావతి, స్వాతి, లలిత ఠాకూర్, లక్ష్మి, దేవి లక్ష్మీనర్సయ్య, రాజిరెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 సోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 సోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల





దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 సోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


అంబిలి 70 - సికింద్రాబాద్	కుమార్ ఎ/సి - కాచిగూడ	విమల్ 70 - బాలానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 సోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	శివాజీ ఎ/సి - నిజామాబాద్	దేవి 70ఎ/సి - జడ్చర్ల	కెమిడి - మంచిర్యాల
ఏషియన్ ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	ఏషియన్ సినిమాస్ - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	విక్టరీ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మహాలక్ష్మి - గోదావరిఖని	తిరుమల 70 - కోరుట్ల	శ్రీనివాస - మిర్యాలగూడ	తిరుమల - సూర్యాపేట
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - మెట్పల్లి	దేవి 70 - నర్సాపూర్	జిమ్‌పిఆర్ 70 - కోదాడ
శాంతి 70 - మద్దిపేట	సినీమ్యాక్స్ - నిజామాబాద్	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
లక్ష్మి 70 ఎ/సి - తొర్రూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటరమణ 70 - సిర్పూర్‌కాగజ్‌నగర్
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఎ/సి - పలిగి	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	కేశవ 70ఎంఎం - భైంసా	మరియు
శాంతి 70 - పాల్వంచ	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	వెంకటేశ్వర 70 - గద్వాల్	విష్ణురామ - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో
లక్ష్మి - మహబూబాబాద్	గీత - నిజామాబాద్	శ్రీమాధవి ఎ/సి - వికారాబాద్	వెంకటేశ్వర - కోదాడ	

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్- అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రెస్టేన్ మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	ఆట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్2 సోమ - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
తాడ్బంద్ 70ఎంఎం - మహబూబ్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
అంబిలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తోటకు విద్యుత్ కంచె

- విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు


గాయపడ్డ యువకుడు

చందుర్తి, జనవరి 5: అటవీ జంతువుల నుంచి కూరగాయల తోటను కాపాడుకునేందుకు తోట చుట్టూ కంచెను ఏర్పాటు చేయగా, విద్యుత్ కంచెను గమనించని పక్క చేను రైతు విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి అనే యువకుడు గత నెల తన పక్క కూరగాయల తోటలోకి వెళ్లగా విద్యుదాఘాతానికి గురై స్పృహ తప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న అతడి భార్య కూడా విద్యుదాఘాతం నుంచి తప్పించుకొని సమీపంలో ఉన్న రైతుకు సమాచారం ఇచ్చింది. ట్రాన్స్‌ఫార్మర్‌ను బంద్ చేసి గాయపడిన రైతును 108 అంబులెన్స్‌లో వేములవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కాగా గ్రామంలో కొందరు వేటగాళ్లు కూడా విద్యుత్ షాక్‌తో వన్యప్రాణులను వేటాడి విక్రయిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొంటు న్నారు. విద్యుత్ కంచెలు ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, జనవరి 5: నగరంలోని కట్టరాంపూర్ ప్రాంతానికి చెందిన బండమీది రాజ్‌కుమార్ (38) అనే యువకుడు శుక్రవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. ఇంట్లోనే రాత్రి 8 గంటల ప్రాంతంలో ఉరివేసుకోగా అతని భార్య గమనించి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించేసరికి మృతి చెందాడు. ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 5: కొత్తపల్లి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం యువతి కావ్యశ్రీపై కత్తితో దాడి చేసి హత్యకు ప్రయత్నించిన కేసులో నిందితుడు బొద్దుల సాయిని అరెస్టు చేశామని కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మూడేళ్ల నుంచి ప్రేమిస్తున్నప్పటికీ తనను పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో ఆమెను హత్య చేసేందుకు వెళ్లి ఆమె గొంతుపై కత్తితో గాయపరిచానని నిందితుడు ఒప్పుకున్న ట్లు సీఐ తెలిపారు. కొత్తపల్లిలోని తన ఇంటి వద్దనే నిందితుడు సాయిని అరెస్టు చేసి, దాడికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేశామని తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ వివరించారు.

ఒకరి అరెస్టు

సిరిసిల్ల క్రైం, జనవరి 5: భార్యపై హత్యాయత్నం కేసులో భర్తను అరెస్ట్ చేసినట్లు టౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం విట్టల్‌నగర్‌కు చెందిన బోయిన శ్రీకాంత్‌తో సిరిసిల్ల పట్టణం పెద్దూరుకు చెందిన సౌజన్యను అన్ని లాంచ నాలు ఇచ్చి వివాహం చేశారు. ఆ తర్వాత సౌజన్యకు వేధింపులు పెరిగాయి. అదనంగా రూ.5 లక్షలు కట్నం తేవాలని బెదిరించి కిరోసిన్ పోసి హత్యకు యత్నించాడు. బాధితురాలి ఫిర్యాదుతో భర్త శ్రీకాంత్‌ను అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

సిరిసిల్ల క్రైం, జనవరి 5: సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటలో రవి అనే వ్యక్తిపై దాడిచేశారు. ద్విచక్రవాహనంపై వెళ్తున్న రవిపై బైపాస్ మూలమలుపు వద్ద ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చి అకస్మాత్తుగా కర్రలతో దాడి చేశారు. అంతటితో ఆగకుండా కిందపడేసి కొట్టారు. ఈసంఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.

ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తాం

- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం
- ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో పొన్నం ప్రభాకర్



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

సైదాపూర్, జనవరి 5: ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని రవాణ శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సైదాపూర్ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే గెలిచి, మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా మండలానికి వచ్చిన మంత్రిని కార్యకర్తలు సన్మానించారు. తహసీల్దార్ దూలం మంజుల, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో సురేందర్, ఏపీఎం కుమారస్వామి, వివిధ శాల అధికారులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు మంత్రులను, ఎమ్మెల్యేలను, అధికారులను కలువడానికి ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. ఇది ప్రజా పాలన అని ప్రజలు ఎప్పుడైన తమను కలువవచ్చన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గానికి దేవాదుల, శ్రీరాంసాగర్, మిడ్ మానేరు నీరు పూర్తి స్థాయిలో తీసుకవచ్చి నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. పనులు నడులు కూడా ప్రారంభించామన్నారు. హుస్నాబాద్ కార్యాలయం ఎల్లవేళలా తెరచి ఉంటుందని, తాను లేక పోయినా అక్కడ ఉన్నవారు అర్జీలు తీసుకుంటారన్నారు. మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ అమలు చేశాం. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తమకు ఆదాయం రావడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇష్టం ఉందో, లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఆరున్నర కోట్ల జీరో టికెట్లు అమ్ముడు పోయాయని వివరించారు. రవాణాశాఖ మంత్రిగా చొరవతీసుకొని ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి ఆర్టీసీకి నష్టం వాటిళ్లకుండా ఎప్పటికప్పుడు సంస్థకు డబ్బులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగులో ఉన్న విద్యుత్ బకాయిలు సైతం చెల్లించామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, రాఘవులు, పల్లేని రవీందర్‌రావు, మ్యాకల రవీందర్, మిట్టపెల్లి కిష్టయ్య, ఎంపీటీసీలు చాడ చైతన్య-కొండాల్‌రెడ్డి, సర్పంచ్ తడిసిన వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కామిని వీరేశం, కాంగ్రెస్ నాయకులు భిక్షపతి నాయక్, పంతంగి రవీందర్, అనగోని శ్రీనివాస్ గుడిసె భాష్కర్, గుడిసె ఎల్లయ్య, తాళ్లపెల్లి రవి, కంకణాల చంద్రారెడ్డి, గుంటి సమ్మయ్య సీపీఐ మండల కార్యదర్శి గొంగళ్ల సదానందం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తుల బాబు, మాజీ ఎంపీటీసీ ఒజ్జె కొమురయ్య, సీపీఐ నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన ఘనుడు కేసీఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

కోరుట్ల, జనవరి 5 : అధికారం కోసం దళితులకు మూడు ఎకరాలు, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవనంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి విలేకర్ల సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడారు. చీటింగ్‌కు పేటెంట్ రైట్ కేసీఆర్‌కు దక్కుతుందని, నంబర్ వన్ 420 కేసీఆర్‌అని దుయ్యబట్టారు. మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల ద్వార అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోంన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తామని, బీడి కార్మికులందరికి పెన్షన్ అందుతుందని అ న్నారు. ముత్యంపేట చెక్కర కర్మాగారం త్వరలోనే తెరిపించేలా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సరైన నిర్ణయం తీసుకుంటారన్నారు. సాగునీటి రంగంలో ప్రగతి ఉమ్మడి రాష్ట్రంలోనే జరిగిందని బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి రం గంలో అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. నిర్మల్ జిల్లాలోని సదర్ మట్ బ్యా రేజీ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి రత్నాకర్‌రావు చేసిన అభివృద్ధే తప్ప విద్యాసాగర్ రావు చేసింది శూన్యమన్నారు. కోరుట్ల ఎమ్మెల్యేగా ఉండి విద్యాసాగర్ రావు కేవలం పట్టణాలతో పాటు పలు గ్రామాలలో రోడ్లపై డివైడర్ల నిర్మాణం మాత్రమే చేసాడని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజాపాలన గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉందని, కేవలం ప్రభు త్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు నాయకులు మచ్చ కవిత, కొంత రాజం, తిరుమల గంగాధర్, నేమూరి భూమయ్య, నహీం పాల్గొన్నారు.

దళితబంధు పథకాన్ని కొనసాగించాలి


ఆందోళన చేస్తున్న దళితబంధు లబ్దిదారులు

పెద్దపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాం చేపట్టిన దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ తమకు మంజూరు చేసిన యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు బడ్జెట్ విడుదల చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంథని, కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం మండలం చెందిన దళిత బంధు లబ్ధిదారులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వ హయాంలో దళితబంధు పథకం కింద తమను ఎంపిక చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికలు పూర్తయి పాత ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ, ఇప్పటి వరకు తమకు మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు నిధులు విడదుల చేయాలని నూతన ప్ర భుత్వాన్ని కోరారు. తమ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా తమ బాధను అర్థం చేసుకుని ప్రభు త్వంపై ఒత్తిడి తీసుక వచ్చి నిధులు మంజూరు చేయించాలని కోరారు.

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర బృందం

సుభాష్‌నగర్ జనవరి 5: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని టీబీ ముక్త్ భారత్ కేంద్ర బృందం శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఓపీ వార్డులు, ఐపీ వార్డులు, ల్యాబులు, పేషంట్ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం ప్రతినిధి డాక్టర్ ప్రమోద్‌రెడ్డి వైద్యులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పేషంట్లకు అందించాల్సిన సేవలను గురించి వారికి వివరించారు. అంతేకాకుండా వెంటిలేషన్ ఎలా ఉండాలి, పేషంట్లకు కనీస సౌకర్యాలు, విధిగా మాస్కులు ధరించడం వంటి సూచనలను చేశారు. అలాగే ఆసుపత్రిలో చేయాల్సిన మార్పులు చేర్పులపై సలహాలు సూచనలు అందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మంథని, జనవరి 5 : మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజుపల్లిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. కొడారి శంకర్ అనే వ్యక్తి టీఎస్ 25 ఈ 2941 నంబరు గల కారులో ఫైటింక్లయిన్ కాలనీ నుంచి భూపాలపల్లి వైపు వెళుతుండగా కూచిరాజుపల్లి వద్ద టైరు పేలిపోయింది. దీంతో కారు అదుపుతప్పి అక్కడే ఉన్న గొర్రెల మందను, కాపరి చెల్కాల తిరుపతి, మంథని నుంచి ద్విచక్రవాహనంపై వెళుతున్న పోయిల భూమరాజు అనే వ్యక్తిని ఢీకొట్టింది. గాయపడిన తిరుపతి, భూమరాజులను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు పెద్దపల్లికి తరలించారు. ఎస్సై కిరణ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీపుల్స్‌పార్టీ ఆఫ్ ఇండియా

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తిరుపతి


తిరుపతి

సుభాష్‌నగర్, జనవరి 5: పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా గంగారపు తిరుపతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పొతునూరి సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జనవరి 5: బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్స్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ జిల్లా డైరెక్టర్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగులు ఈ నెల 8 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో bcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, పాస్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బస్సును ఢీకొట్టిన కారు

హుజూరాబాద్‌రూరల్, జనవరి 4: మండలంలోని సింగాపూర్ గ్రామ శివారులోని ఎరుకులగూడెం క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సును ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. వరంగల్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న క్రమంలో సింగాపూర్ గ్రామ శివారులోని ఎరుకులగూడెం క్రాస్ వద్దకు చేరుకోగానే కరీంనగర్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న ఓ కారు అతివేగంగా వచ్చి బస్సు ముందు భాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పాక్షికంగా ధ్వంసమైంది. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 5: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని మొట్లపల్లిలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం.. సంఘాని రాజయ్య(52) కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నొప్పి తగ్గకపోవడంతో గురువారం తన ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డీబార్

గణేశ్‌నగర్, జనవరి 5: శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న డిగ్రీ 1, 3వ సెమిస్టర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడగా వారిని డీబార్ చేసినట్లు శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్ వి శ్రీరంగ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పెద్దపల్లిలో ఒకరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో ఒకరు డీబార్ అయినట్లు తెలిపారు.

డీఈఎల్‌ఈడీ పరీక్షల్లో ఒకరు..

తిమ్మాపూర్, జనవరి 5: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల (ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ)డైట్‌లో నిర్వహిస్తున్న డీఈఎల్‌ఈడీ పరీక్షల్లో ఒకరు డీబార్ అయినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెంట్ డైట్ ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుండి డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్‌ఈడీ) మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి. డైట్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. కాగా రెండో రోజు శుక్రవారం సమాజం, విద్య, పాఠ్యప్రణాళిక పరీక్షలో ఒకరు కాపీకి పాల్పడుతుండడంతో డీబార్ చేశారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఇద్దరి ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 5: హరియాణ రాష్ట్రంలో ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు ఎంపికయ్యారు. రామడుగుకు చెందిన సమంతుల మధు రోహిత్, నీలం సాయి కార్తీక్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-19 ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభచాటినజాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేని లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ నమిలకొండ ప్రభాకర్ అభినందించారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

హుజూరాబాద్‌రూరల్, జనవరి 4: మండలంలోని రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న భరత్ అనే విద్యార్థి ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జీ హెచ్ఎం సురేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు వేముల రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థి పాల్గొనన్నుట్లు తెలిపారు.

బురదలో జారిపడి ఒకరి మృతి


కుమారస్వామి(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, జనవరి 4: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలోని బురదలో కాలుజారిపడి మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్టల కుమారస్వామి(40) అనే వ్యక్తి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూ డేళ్ల క్రితమే భార్య చనిపోయింది. వీరికి కుమారుడు(10) ఉన్నాడు. భార్య చనిపోయిందన్న దిగులుతో పిట్టల కుమారస్వామి మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 4న ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం గాలించారు. శుక్రవారం పిట్టల భాగ్యమ్మ అనే మహిళ పొలం పనులు చేసేం దుకు వెళ్లగా బురదలో పడి ఉన్న కుమారస్వామిని చూసి స్థానికులకు తెలియ జేసింది. స్థానికులు వెంటనే హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీ క్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా పాలన సభల్లో దరఖాస్తుల జోరు



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



పెద్దబొంకూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణరావు



అబ్బాపూర్‌లో మాట్లాడుతున్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మారం, జనవరి 5: ధర్మారం మండలం కానంపల్లిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ పరిశీలించారు. మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో అభయహస్తం దరఖాస్తులపై ఆయన సమీక్షించారు. దరఖాస్తుల డేటా ఎంట్రీని మండల నోడల్ అధికారి, తహసీల్దార్, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని ఆయన చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ ఏ. రజిత,ఎంపీడీవో బి. జయశీల, ఎంఆర్ఐ వినోద్, పాల్గొనగా కానంపల్లిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కె. రమేష్, సర్పంచ్ గుర్రం మనిషారెడ్డి, పీఆర్ ఏఈ రాజశేఖర్, ట్రాన్స్‌కో ఏఈ సురేష్, ఆర్ఐ అంజయ్య, పంచాయతీ కార్యదర్శులున్నారు. మండలంలోని 29గ్రామాల్లో ఇప్పటి వరకు 17232 దరఖాస్తులు, 2879 ఇతర దరఖాస్తులు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు.



కానంపల్లిలో దరఖాస్తును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

కోల్‌సిటీ, జనవరి 5: కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లో జరిగిన ప్రజా పాలన సభను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. ఎవరైనా డబ్బులు వసూలుచేస్తే తన దృష్టికి లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

జ్యోతినగర్, జనవరి 5 : ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి శుక్రవారం రామగుండం కార్పొరేషన్ 4వ డివిజన్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో జరిగిన కార్యక్రమంలో మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, తహసీల్దార్ కుమారస్వామి పాల్గొన్నారు. ప్రభుత్వం అ మలు చేయనున్న గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు తీసుకున్నారు.

రామగిరి, జనవరి 5: మండలంలోని రాజాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనలో 372మంది దరఖాస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో హనుమానాయక్, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, తహసీల్దార్ రాంచందర్‌రావు, ఎంపీడీవో రమేశ్, స్పెషల్‌ఆఫీసర్ సాయినాథ్, డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీవో భాస్కర్, ఆర్ఐ రాజబాబు, సర్పంచ్ ఓదెలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, జనవరి 5: సుల్తానాబాద్ మున్సిపాలిటీ విలీన గ్రామమైన పూసాలలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే విజయరమణారావు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, సాయిరి మహేందర్, ప్రకాష్‌రావు, అన్నయ్య గౌడ్, శ్రీగిరి శ్రీవాస్, అబ్బయ్యగౌడ్, తిరుపతి, ఉస్తం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం, జనవరి 5 : మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. తహసీల్దార్ బీ రాజేశ్వరి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వేణుమాధవ్, ముత్తారం సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఎంపీటీసీ దొడ్డ గీతరాణి, హెడ్‌కానిస్టేబుల్ సురేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, జనవరి 5 : శుక్రవారం మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూరు, రాంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పాల్గొన్నారు. ప్రజల నుంచి అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీడీవో రాజు, తహసీల్దార్ రాజ్‌కుమార్, ప్రభుత్వ అధికారులు, సర్పంచ్ కారెంగుల రమేష్, కనపర్తి శ్రీలేఖ ప్రభాకర్‌రావు, పెద్దబొంకూరు ఎంపీటీసీ మిట్టపల్లి వసంత-వెంకటేషం, ఉపసర్పంచ్ ఆర్కుటి సంతోష్, పేగడ రమేశ్, కట్కూరి సుధాకర్‌రెడ్డి చెవుల తిరుపతి, కనపర్తి సంపత్‌రావు, ఈట రమేష్, మిట్టపల్లి కనుకయ్య, శ్రీకాంత్, కల్వల తిరుపతి, సతీష్, రవి, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, జనవరి 5 : మండలంలోని మూడు గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. ఓదెలలో నిర్వహించిన సభలో 2263 దరఖాస్తులు అందజేశారు. జీలకుంటలో 878, ఉప్పరపల్లిలో 376 మొత్తం 3517 దరఖాస్తులను సిబ్బంది స్వీకరించారు. ప్రత్యేక అధికారులతో పాటు ఎంపీడీవో సత్తయ్య, తహసిల్దార్ యాకయ్య, ఎంపీడీవో అబ్దుల్ వాజిద్ గ్రామ సభలను పర్యవేక్షించారు.

జూలపల్లి, జనవరి 5 : మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు రంగారెడ్డి, తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ మల్లేశం, ఎంపీటీసీ వెంకటేశం, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి

- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కళ్యాణ్‌నగర్, జనవరి 5: రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని గంగానగర్‌లోని అసోసియేషన్ ఆవరణలో ఇటీవల నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఇక్కడ బొగ్గు బావులు ఎక్కువగా ఉండేవని, రోజూ లారీలకు గిరాకీ ఉండేదని, కానీ క్రమ క్రమంగా బొగ్గు బావులు మూత పడుతుండడంతో లారీ యజమానులు జీవితం గడవడానికే కష్టంగా మారిందన్నారు. మరో పక్క సింగరేణి యాజమాన్యం రైల్ మార్గం ద్వారా బొగ్గు రవాణాను ఎక్కువగా చేస్తుండడంతో ప్రస్తుతానికి లారీ యజమానులకు రోజుకు ఒక లోడు కూడా రావడం లేదన్నారు. దీంతో చాలా వరకు లారీలు ఫైనాన్స్‌లు కట్టలేక సతమతమవుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించడానికి సింగరేణి యాజమాన్యంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షునిగా కందురు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంట దామోదరెడ్డి, ఉపాధ్యక్షులుగా కడారి సంతోష్‌రావు, సహాయ కార్యదర్శిగా బాబురావు, కోశాధికారిగా నర్సింహారెడ్డిలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు లారీ యజమానుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట దందా చేస్తే ఊరుకునేది లేదు..

కోల్‌సిటీ, జనవరి 5: ఉద్యోగాల పేరిట దందా చేస్తే ఊరుకునేది లేదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం గౌతమినగర్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకుడు బెంద్రం సునీతరాజిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అభినందన ఆశీర్వద సభ జరిగింది. అనంతరం జరిగిన సభలో రాజ్‌ఠాకూర్ స్పందించారు. పేదలకు సహాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీములను తీసుకువచ్చిందన్నారు. రామగుండంలో స్థానికులకే ఉపాధి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగాల పేరిట దందాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఎవరైనా బాధితులుంటే తనను కలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి, టీడీపీ నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, గురుస్వామి భద్రయ్య, నాయకులు దేవేందర్‌రెడ్డి, పెద్దెల్లి ప్రకాష్, మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

'పార్టీని బదనాం చేస్తే చర్యలు'

కళ్యాణ్‌నగర్, జనవరి 5: కొంతమంది టీడీపీని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని,వారిపై చర్యలు తీసుకుంటామని రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి సత్యనారాయణ, కార్పొరేషన్ అధ్యక్షుడు కోటగిరి పాపయ్య హెచ్చరించారు. నిమ్మకాయల ఏడుకొండలు పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాడని, అతనికి గతంలోనే షోకాజు నోటీసులు జారీచేశామని, అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహిస్తే క్రమశిక్షణ చర్యలు చేపడుతామన్నారు.

హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలు

- సమాచారం ఇస్తే రూ. 50వేల రివార్డు
- పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్

ధర్మారం, జనవరి 5: మండలంలోని బొట్లవనపర్తి గ్రామ శివారులో వాలుక మల్లేష్ హంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామని పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్ చెప్పారు. శుక్రవారం మల్లేష్ హత్యకు గురైన వ్యవసాయ బావిని ఆయన పరిశీలించారు. హత్యకు గురైన మల్లేష్ గత నెల రోజుల నుంచి ఎవరెవరితో మాట్లాడాడు, ఘటనకు ముందురోజు ఎవరితో సంభాషణ చేశాడు, ఇతరత్రా అన్ని కోణాలనుంచి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ హత్యపై సమగ్రంగా ఆధునిక సాంకేతిక పరికరాలతో పరిశోధన జరిపేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, పెద్దపల్లి డీసీపీ చేతన ఆదేశాల మేరకు ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు ప్రత్యేక బృందాలగా నియమించినట్టు వెల్లడించారు. అనుమానితులను కూడా విచారిస్తున్నట్టు చెప్పారు. సంఘటన స్థలాన్ని బట్టీ చూస్తే ఓ పథకం ప్రకారమే హత్య జరిగినట్టు ప్రాథమిక విచారణలో తేలిందని ఆయన తెలిపారు. ఈ కేసులో నేరస్తులను పట్టుకుంటామని ఆయన చెప్పారు. ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తే రూ.50వేల రివార్డును అందజేస్తామని ఆయన వివరించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. గ్రామస్థులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్, ఎస్సై సత్యనారాయణలు ఉన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు

కళ్యాణ్‌నగర్, జనవరి 5: అయోధ్య శ్రీరాముని అక్షింతలతో లూర్థునగర్ నుంచి గౌతమినగర్ హనుమాన్ దేవాలయం వరకు బీజేపీ నాయకులు సోమారపు లావణ్యఅరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో మహా కళశంతో శోభాయాత్ర నిర్వహించారు. వీహెచ్‌పీ నాయకులు ఇసంపల్లి వెంకన్న, వేపూరి రాములు, గోటికారి శ్రీనివాస్, సత్యనారాయణ, అజయ్, మోడెం సురేందర్, శివరాం, సతీష్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు. చంద్రబాబు కాలనీలోని బొడ్రాయి వద్ద శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారు పంపిణీ చేసిన అక్షింతలకు 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలతరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. బర్ల రవీందర్, జగదీశ్వర్, సంపత్‌రెడ్డి, పొన్నం శశికుమార్, స్వామి, ఎల్లయ్య, సదానందం, మధుకర్, రాజేందర్ పాల్గొన్నారు.

మంథని, జనవరి 5: స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయం నుంచి మున్సిపాలిటీ పరిధిలోని బోయినపేట, కూచిరాజుపల్లి గ్రామస్తులు అయోధ్య శ్రీసీతారాముల అక్షింతలను శుక్రవారం శోభయాత్రతో తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, గర్రెపల్లి వెంకన్న, కనుకుంట్ల స్వామి, సుదర్శన్, నరేందర్‌రెడ్డి, భక్తులు అట్టెం రాజు, పోలు కానుకరాజు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి, జనవరి 5: మండలంలోని పన్నూరు, సెంటినరీకాలనీల్లో బీజేపీ నాయకులు రాముని అంక్షితలను పంపిణీ చేపట్టారు. ఎంపీటీసీ చిందంమహేష్ అక్షింతలను అందజేశారు.



అక్షింతలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 5: అయోధ్య శ్రీరాముని అక్షింతలతో మండలంలోని ఇదిలాపూర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. సర్పంచ్ దొంతరవేన రజితతిరుపతి, అనుష, మోహన్ రెడ్డి, తోట శ్రీధర్, రానవేన రవీందర్, బండారి సదానందం, సిద్ధం శ్రీనివాస్, ప్రదీప్ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



పార్టీ సభ్యత్వం అందిస్తున్న జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలో సీపీఐ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సదానందం 2024 సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ, ప్రజాసంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామ శాఖ నుంచి మొదలుకుని మండల జిల్లా స్థాయి వరకు వెళ్లి గ్రామీణ ప్రజా సమస్యలపైన ఎప్పటికప్పుడు ప్రజల్లో మమేకమై పని చేస్తేనే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వంలో ప్రజాపాలన కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందని, ఈ కార్యక్రమాన్ని ఇంకొన్ని రోజులు గడువు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీలో ఉంటుందన్నారు అందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెరుక సతీష్, చంద్రగిరి, జిల్లా కార్యదర్శి బాలసాని లెనిన్, మానస్ కుమార్, బండారు సదానందం, మాచర్ల అంజి, నరేష్, సదయ్య, వంశీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 5: ఎస్ఆర్ఎస్‌పీ ప్రాజెక్టు టేలెండ్ ప్రాంత రైతులకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యేచింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పెద్దపల్లి మండలం గుర్రంపల్లె నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇదిలాపూర్ వరకు జరుగుతున్న డీ83 22ఆర్ ఉప కాలువ పనులను జాఫర్‌ఖాన్ పేట శివారులో పరిశీలించారు. సుమారు 2కిలో మీటర్లు కాల్వ వెంట నడిచి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎస్ఆర్ఎస్‌పీ కాలువ పూడికతో నిండి ఉండడం వల్ల జాఫర్‌ఖాన్‌పేట, ఇదిలాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయం సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకురాగా ఎక్స్‌కవేటర్‌తో కాలువులో పూడికను తొలగిస్తున్నామన్నారు. కాలువ మరమ్మతులు చేపట్టి ఆయకట్టు చివరి ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. అదే విధంగా హుస్సేన్‌మియా పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు శాశ్వతంగా అందించేందుకు రేవెల్లిలోని ఎస్ఆర్ఎస్‌పీ కాల్వను, పెద్దాపూరి చెరువును కూడా సంబంధిత ఎస్ఆర్ఎస్‌పీ అధికారులతోకలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఎస్ఆర్ఎస్‌పీ కాలువ నీటితో పెద్దాపూర్ చెరువు నింపి ఆ చెరువు ద్వారా హుస్సేన్‌మియా వాగు పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, ఇరిగేషన్ డీఈ రవి, మాజీ సర్పంచ్‌లు గాజనవేన సదయ్య, మాదాసు సతీష్, భైరి రవిగౌడ్, ఎండీ మునీర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖలీమోద్దీన్, సజ్జు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



కొవిడ్‌పై అప్రమత్తంగా ఉండాలి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 5: దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సింగరేణి వైద్య అధికారి డాక్టర్ పద్మ సూచించారు. శుక్రవారం ఓసీపీ-1 సైట్ ఆఫీస్, బేస్‌వర్క్‌షాప్‌లలో ఆరోగ్య సంరక్షణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ పద్మ మాట్లాడారు. కొవిడ్ బారిన పడకుండా స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జనం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోకి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ కోటయ్య, బేస్‌వర్క్‌షాప్ హెచ్ఓడీ సత్యనారాయణ, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- సీఎండీకి ఏఐటీయూసీ నాయకులు వినతి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 5: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంస్థ సీఎండీ బలరాంను ఏఐటీయూసీ నాయకులు కోరారు. శుక్రవారం యూనియన్ అధ్యక్షుడు సీతారామయ్య సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులతో బలరాంను కలిశారు. సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు, లేదా జీవో 22ను అమలుచేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ ఆసుపత్రులలో వైద్య సదుపాయం కల్పించాలని సీఎండీ బలరాంను కోరారు. గతంలో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం బోనస్ పెంచాలని, చట్టబద్ధమైన లీవులు, పండుల సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా దృష్టి సారించాలని ఏఐటీయూసీ నాయకులు సీఎండీ బలరాంను కోరారు. సీఎండీని కలిసిన వారిలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండీ అక్బర్, రామగుండం, బెల్లంపల్లి, కొత్తగూడెం, ఇల్లందు రీజియన్‌ల కార్యదర్శులు బుర్ర తిరుపతి, అఫ్రోజ్ ఖాన్, క్రిస్టోఫర్, శంకర్ ఉన్నారు.



సీఎండీ బలరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నేడు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

పెద్దపల్లి రూరల్, జనవరి 5: మండలంలోని గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హాజరవుతారని, పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

స్కూల్ వ్యాన్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

రామగిరి, జనవరి 5: మండలంలోని కల్వచర్ల బస్టాండ్ సమీపంలో ట్రినిటి స్కూల్ బస్సుకు త్రుటిలో భారీ ప్రమాదం తప్పింది. శుక్రవారం సెంటినరీకాలనీ నుంచి కల్వచర్ల వైపు స్కూల్ పిల్లలతో వెళ్తున్న ట్రినిటి పాఠశాలకు చెందిన బస్సును కల్వచర్ల బస్టాండ్ సమీపంలో మంథని డిపోకు చెందిన ఆర్టీసీ బస్ వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రినిటి పాఠశాలకు చెందిన బస్సు వెనకాల గల అద్దం పగలి పొయింది. వ్యాన్‌లోని వెనక సీట్లో ఉన్న ఇద్దరి విద్యార్థులకు గాజు పెంకులు గుచ్చుకొని స్వల్పంగా గాయపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతోనే ఈ ప్రమాదానికి కారణమైనట్లు స్థానికులు పేర్కొన్నారు.

యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోల్‌సిటీటౌన్, జనవరి 5: గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో శుక్రవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ విభాగంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఆర్‌జీ-1 ప్రాజెక్టు ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. విద్యాసంస్థలు పారిశ్రామిక సంస్థలకు మధ్య అవసరమైన నిష్ణాతులైన ఉద్యోగులను విద్యాసంస్థలు తయారు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రమాకాంత్, శాతవాహన యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ సురేష్‌కుమార్, అధ్యాపకులు రవి, ప్రసాద్, సావిత్రి, సల్మాసుల్తానా, అజీజ్, రమేష్‌రెడ్డి, ఎంకామ్, ఎంబీఏ, ఎంఎస్‌సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ మధుసూదన్‌రావు

ముత్తారం, జనవరి 5: మాదక ద్రవ్యాలు, గంజాయిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముత్తారం ఎస్ఐ మధుసూదన్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో యువకులకు, స్థానికులకు గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, విక్రయాల అరికట్టడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు, వాటిని అమ్మడం, వాడటం జరిగినపుడు పోలీసులు నమోదు చేసి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్‌గా కన్నూరి ధర్మేందర్



కోల్‌సిటీటౌన్, జనవరి 5: ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా గోదావరిఖనికి చెందిన కన్నూరి ధర్మేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ కో ఆర్డినేటర్స్ మాతంగి ఓదెలు, పండు నరసింహులు, శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యమకారుల ఆత్మగౌరవ సభకు తరలిరండి

ఓదెల, జనవరి 5: జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండెటి ఐలయ్య యాదవ్ తెలిపారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, గడ్డం వివేక్, రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లుగా పోరాడి జైలు పాలైన ఉద్యమకారులను కేసీఆర్ ప్రభుత్వం తీవ్రంగా అణిచివేసిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కేసులపాలైన వారిని, క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులను ఆదుకోవాలని తెలిపారు. నందన గార్డెన్‌లో నిర్వహించనున్న ఆత్మగౌరవ సభకు ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఐలయ్య కోరారు.

భారతీయ సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్, జనవరి 5: మన దేశంలోని సంస్కృతీసంప్రదాయాలు, పండుగలు ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక అల్ఫోర్స్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ విశిష్టత, పద్ధతులను విద్యార్థులకు తెలియజేయడానికి వేడుకలు నిర్వహించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అకట్టుకున్నాయి.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో గ్రామాల అభివృద్ధి

- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి



సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాల్‌రెడ్డి

ధర్మారం, జనవరి 5: కేంద్ర ప్రభుత్వ పథకాలతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చేందాయని ఎస్సీ రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి అన్నారు. ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికాసిత్-భారత్ సంకల్పయాత్రలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ఆయన వివరించారు. పీఎం కిసాన్ నిధిలో రైతులకు సంవత్సరానికి ఆరు వేల రూపాయలు, ఉజ్వల గ్యాస్ ద్వారా సబ్సిడీ లాంటి మరెన్నో పథకాలను అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. యాత్రలో నోడల్ అధికారి శ్యాంకుమార్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.